**విలేకరులు కావలెను**

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న **పరివర్తన అవాజ్ దినపత్రికలో** పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఆర్.సిలు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఉత్సాహం కలిగిన యువతీ, యువకులు కావలెను.

సీనియర్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

పరివర్తన

# అవాజ్

TGBIL/25/A2214 తెలుగు ఉర్దూ దినపత్రిక

PARIVARTHANA AWAAZ

పేపర్‌లో యాడ్స్ కొరకు సంప్రదించండి

9704903467

8886183468

కామారెడ్డి 08-10-2025 బుధవారం | ఎడిటర్ : మహ్మద్ కలీం | సంపుటి:01 సంచిక : 08 రూ॥ 5-00 పేజీలు : 8



# అందరి దృష్టి హైకోర్టు వైపు!


## బీసీ రిజర్వేషన్లకు పెరుగుతున్న మద్దతు



హైదరాబాద్, ( పరివర్తన అవాజ్ న్యూస్) స్థానిక ఎన్నికలు ఉంటాయా..? 42% బీసీ రిజ ర్వేషన్లతోనే నిర్వహిస్తారా..? అన్నది 24 గంటల్లో తేలిపోనుంది. హైకోర్టులో రేపు జరగనున్న విచా రణపై అందరి దృష్టి నెలకొంది. ఎల్లుండి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుంది. గ్రామాల్లో నేతలు సైతం అందరూ హైకోర్టు వైపే చూస్తున్నారు. ఇదిలా ఉండగా బీసీ రిజర్వేషన్లకు మద్దతు పెరుగుతోం - ది. పార్టీలకతీతంగా నాయకులు మద్దతు పలు కుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వ జారీ చేసిన జీవో 9కి వ్యతిరేకంగా దాఖలైన **(మిగతా 2లో..)**

### ప్రాణహిత - చెవెళ్ల ప్రాజెక్టుపై

## ప్రభుత్వం ఫోకస్



హైదరాబాద్, ( పరివర్తన అవాజ్ న్యూస్): మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రాణహిత - చెవెళ్ల ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఉద్ఘాటించారు. **(మిగతా 2లో..)**

## హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత..




**(మిగతా 2లో..)**



## పార్టీ గుర్తింపుపై హైకోర్టును ఆశ్రయించిన తీన్మార్ మల్లన్న

హైదరాబాద్, ( పరివర్తన అవాజ్ న్యూస్) తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాగా. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. **(మిగతా 2లో..)**

## కాంగ్రెస్ లీడర్లవి డైవర్ట్ పాలిటిక్స్

(వివరాలు 2లో..)

# టారిఫ్‌లతోనే 4 యుద్ధాలు ఆపా




**వాషింగ్టన్ డీసీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు ఉన్న టారిఫ్ లు విధించే శక్తితోనే కనీసం నాలుగు ప్రపంచ యుద్ధాలను ఆపగలిగానని అన్నారు. ఆ శక్తే కనుక లేకుంటే ప్రస్తుతం ప్రపంచంలో కనీసం ఆ దేశాల మధ్య భీకర యుద్ధాలు జరుగుతుండేవని వివరించారు. వివిధ దేశాలపై టారిఫ్ లు విధించడం ద్వారా ప్రపంచంలో శాంతి నెలకొల్పడంతో పాటు అమెరికాకు భారీ మొత్తంలో డబ్బు సమకూరుతోందని ట్రంప్ తెలిపారు. "సుంకాలు అమెరికాకు చాలా ముఖ్యమైనవి. సుంకాల కారణంగా మనం శాంతి పరిరక్షకులం. మనం వందల బిలియన్ డాలర్లు సంపాదించడమే కాకుండా, సుంకాల కారణంగా మనం శాంతి పరిరక్షకులం" అని మీడియా సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**భారత్ పాక్ యుద్ధం ఆపింది నేనే**

భారత్, పాకిస్థాన్ ల మధ్య యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ మరోమారు వ్యాఖ్యానించారు. టారిఫ్ లు విధిస్తానని హెచ్చరించడం ద్వారా, వ్యాపార ఒప్పందాల పేరుతో బెదిరించి రెండు దేశాలను యుద్ధ విరమణకు ఒప్పించినట్లు చెప్పారు. అణ్వాయుధ దేశాలైన భారత్, పాక్ మధ్య యుద్ధం మొదలయ్యాక కనీసం ఏడు ఫైటర్ జెట్లు కూలిపోయాయని ట్రంప్ వివరించారు. దీంతో తాను కల్పించుకుని రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగేలా చేశానన్నారు. ఇదిలా ఉండగా.. యుద్ధం విరమించేందుకు భారత్, పాక్ లను ఏమని బెదిరించారనే విషయాన్ని ట్రంప్ వెల్లడించలేదు.

## ఆ మంత్రి నాపై చేసిన వ్యాఖ్యలకు స్పందించను!: మంత్రి పొన్నం



హైదరాబాద్, ( పరివర్తన అవాజ్ న్యూస్) మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తనను అహంకారిగా అభివర్ణిస్తూ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తనతో మాట్లాడారని, ఆయనతో జరిగిన సంభాషణే ఫైనల్ అని పొన్నం తెలిపారు. రహ్మత్ నగర్ సమావేశంలో చోటుచేసుకున్న విషయాలను పీసీసీ అధ్యక్షుడికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై తాను స్పందించబోనని ఆయన స్పష్టం చేశారు. పార్టీ పరంగా మహేశ్ కుమార్ గౌడ్ ఇచ్చిన ఆదేశాలను తప్పకుండా పాటిస్తానని ఆయన అన్నారు. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల గురించి ప్రశ్నించగా అడ్లూరి లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. పొన్నం మాదిరిగా అహంకారపూరితంగా మాట్లాడటం తనకు రాదని ఆయన అన్నారు. పొన్నం తన వైఖరిని మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయన బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## ఖమ్మం అభివృద్ధే నా లక్ష్యం: మంత్రి తుమ్మల



ఖమ్మం, ( పరివర్తన అవాజ్ న్యూస్) పార్టీల పరంగా రాజకీయ కక్షలతో ఎవరిపైనా కేసులు పెట్టొద్దని తాను పోలీసులకు సూచించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రోడ్ల వెడల్పు కోసం నాయకుల ఇల్లు అయినా కొంత తీసుకోక తప్పదని అన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలో పలు అభివృద్ధి పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.' బైపాస్ రోడ్డు వేసినప్పుడు నన్ను తిట్టుకున్నారు. ఇప్పుడు బైపాస్ రోడ్డు కూడా జామ్ అవుతోంది. ఇంకా రెండు, మూడు వందల కోట్ల రూపాయలు సీఎం రేవంత్ రెడ్డిని అడిగి తీసుకుని వస్తాను. గుడిసెల్లో బ్రతికే పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది. **(మిగతా 2లో..)**

## అత్యున్నత స్థాయికి అసహనం

- సీజేఐపై దాడిని ఖండించిన కేటీఆర్



**హైదరాబాద్:** దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకుందని, దీనికి సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై జరిగిన దాడే నిదర్శనమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ దాడి యత్నాన్ని తీవ్రంగా, నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. ఇది న్యాయవ్యవస్థపైనే జరిగిన దాడి అని అన్నారు. విశ్వాసం, మతం వంటి అంశాల్లో ఎలాంటి విభేదం ఉన్నా కూడా హింస సమర్థనీయం కాదన్నారు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్యం యొక్క మూలాలకే ముప్పు కలిగిస్తాయని అభిప్రాయపడ్డారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జిగా పొద్దుటూరి నాగేశ్వరరావు నియామకం

## హర్షం వ్యక్తం చేసిన జిల్లా ఆర్యవైశ్య నాయకులు

పరివర్తన అవాజ్ న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, ఆర్యవైశ్య సంఘం ఇల్లందు మండల అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వరరావు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జిగా నియమితులయ్యారని ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకంతో జిల్లా ఆర్యవైశ్య సమాజం ఉత్సాహంలో మునిగిపోయింది. జిల్లాలో ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూ, సేవా కార్యక్రమాల్లో ముందుండే నాగన్నకు ఈ కీలక పదవి లభించడం పట్ల ఇల్లందు ఆర్యవైశ్యులు, పట్టణ ప్రముఖులు, వ్యాపార వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా పొద్దుటూరి నాగేశ్వర రావు మాట్లాడుతూఈ నియామకం నా జీవితంలో మరో బాధ్యతతో కూడిన సవాలు అన్నారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించిన కల్వ సుజాత గారికి, నా వెన్నంటి నిలిచిన ఆర్యవైశ్య సమాజానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమం, విద్య, ఉపాధి రంగాల్లో నూతన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తాను అని అన్నారు. నాగేశ్వరరావుకు ఆర్యవైశ్య సంఘంలో జిల్లా స్థాయిలో కీలక పదవి లభించిన నేపథ్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మరి కొంతమంది ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేష్, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, కండె రమేష్, యెలుగూరి మధుబాబు, గందె సురేష్, సైఫా రాజశేఖర్, కొప్పురావు భాస్కర్ రావు, గౌరిశెట్టి పురుషోత్తం, చందా భద్రం, పసుమర్తి లక్ష్మణ్ రావు, అయితా శ్రీనివాసరావు, తాటిపల్లి సుబ్బారావు, దివ్వెల నాగేశ్వరరావు, వ్యామసాని రవి, పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ,



తేలుకుంట్ల రజనీకాంత్, చందా చక్రధర్, పుల్లూరు సతీష్, రామిడి శంకర్, పవన్, సాత్విక్, సతీష్, ఆనంద్ రావు, రాకేష్, గౌరిశెట్టి నగేష్ తదితరులు నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.




# కాంగ్రెస్ లీడర్లవి.. డైవర్ట్ పాలిటిక్స్

## కాంగ్రెస్ విడుదల చేసిందే ధోకా కార్డ్

కాంగ్రెస్ ధోకా కార్డు విడుదలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బాకీ కార్డుకు సమాధానం చెప్పలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. హనుమకొండలో మాజీ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు వినయ్ భాస్కర్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా పేరుతో ఇళ్లను కూల్చివేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు యూరియా దొరకడం లేదని తాము నిరసనలు చేస్తుంటే... కాళేశ్వరం రిపోర్టు తెరపైకి తెచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొడతామని స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న బాకీ కార్డుతో గుర్తు చేస్తే... ధోకా కార్డును తెరపైకి తెస్తున్నారని మండిపడ్డారు. అమలు కానీ హామీలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని వినయ్ భాస్కర్ ఆరోపణలు గుప్పించారు.

వరంగల్, పరివర్తన అవాజ్‌న్యూస్ :

- బాకీ కార్డుకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ అవస్థలు
- రాహుల్ గాంధీకి కప్పం కట్టేటందుకు అప్పులు
- స్థానిక ఎన్నికల్లో హస్తం పార్టీకి శృంగభంగమేనన్న బీఆర్ఎస్ నేతలు

### ప్రజలకు ధోకా చేసిందే కాంగ్రెస్: రాజయ్య

పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు కాంగ్రెస్ ధోకా కార్డు విడుదల చేసిందని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వ్యాఖ్యలు చేశారు. అలవికానీ హామీలు ఇచ్చి ప్రజలకు అసలు ధోకా చేసిందే కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ తీరు దొంగే దొంగా అన్నట్టుగా ఉందని విమర్శించారు. దేవుళ్లపై ఒట్టేసి మాట ఇచ్చారని.. 22 నెలలుగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. దేవాదులకు ఒక్కపైసా కూడా విడుదల చేయలేదన్నారు. రాహుల్ గాంధీకి కప్పం కట్టేటందుకు అప్పులు చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకూ వెంటాడుతాం, వేటాడుతామని రాజయ్య స్పష్టం చేశారు.

# పార్టీ గుర్తింపుపై హైకోర్టును ఆశ్రయించిన తీన్మార్ మల్లన్న

(మొదటిపేజీ తరువాయి)

జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో. మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో చూడాలి మరి.

# ఖమ్మం అభివృద్ధే నా లక్ష్యం: మంత్రి తుమ్మల

(మొదటిపేజీ తరువాయి)

పేదలకు మంచి చేసే విధంగా రాజకీయం ఉండాలి. ఇబ్బంది పెట్టే విధంగా ఉండకూడదు. ఖమ్మం నగరాన్ని అన్ని వసతులతో కూడిన సుందర నగరంగా తీర్చిదిద్దాలన్నదే నా సంకల్పం. ఖమ్మం పట్టణం గతంలో చిన్న పంచాయతీ. కేవలం 4 వేల జనాభా మాత్రమే ఉండేది. ఖమ్మం నగరంగా మారిపోయింది. మీ డివిజన్‌లను మీరే పరిశుభ్రంగా ఉంచుకోవాలి. డివిజన్‌కు కావలసిన మౌలిక సదుపాయాల కోసం కమిషనర్ అభిషేక్ అగస్త్యను సంప్రదించండి. మన కార్పొరేషన్‌ను చూసి ఇతర ప్రాంతాలు నేర్చుకునేలా ఉండాలి. ఖమ్మం నగరంలో ప్రశాంతమైన వాతావరణం ఉండాలి. కక్షలకు, కార్పణ్యాలకు దూరంగా ఉండాలి.

# ప్రాణహిత - చెవెళ్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం ఫోకస్

(మొదటిపేజీ తరువాయి)

తుమ్మడిహట్టి వద్ద రెండు ప్రత్యామ్నాయ మార్గాలపై పరిశీలిస్తున్నట్లు చెప్పుకొచ్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా బ్యారేజీల పునరుద్ధరణలో ఐఐటీని భాగస్వామ్యం చేస్తామని వెల్లడించారు. వర్షాకాలం అనంతరం రూపకల్పన చేసి ఒక సంవత్సరంలో వీటిని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అలాగే, కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ -2 విచారణ పురోగతిపై సమీక్షించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సమ్మక్క - సారక్క ప్రాజెక్టు, దేవదుల ప్రాజెక్టులపై సమీక్షించారు. భూ సేకరణ పరిహారంగా రూ. 33 కోట్లు విడుదల చేయాలని మంత్రి ఆదేశించారు. డిండి ప్రాజెక్టుపై మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్ల సామర్థ్య పెంపు కోసం కొత్త విధానం సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఐఎస్‌డబ్ల్యూఆర్డ్, సీడీఓ బలోపేతంపై ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

# హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత..

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్, అక్టోబరు7 : భాగ్యనగరంలో పోలీసులు మంగళవారం తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో లింగంపల్లిలో భారీగా గంజాయిని పట్టుకున్నారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 45 కేజీల గంజాయి పట్టుకున్నారు మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు. ట్రైన్‌లో విశాఖపట్నం నుంచి హైదరాబాద్ కి గంజాయిని తరలిస్తోంది ఓ ముఠా. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. సుమారు రూ. 24లక్షలు విలువ చేసే 45 కేజీల గంజాయి, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పంగి వెంకట్‌తో పాటు దివ్య రాణి, బుల్కి అనే ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశారు పోలీసులు.

# కవిత సమక్షంలో జాగృతిలో చేరిన పలువురు నేతలు

( పరివర్తన అవాజ్ న్యూస్) తెలంగాణా జాగృతి అధ్యక్షురాలు గౌరవనీయులు శ్రీమతి కల్వకుంట్ల కవిత నాయకత్వం లో కామారెడ్డి జిల్లా నుండి కామారెడ్డి నియోజకవర్గం నుండి బి ఎస్పీ పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థి సురేష్ గౌడ్ మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థి తలారి బాలరాజ్ బీజేపీ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ గురువారం హైదరాబాద్ తెలంగాణా జాగృతి రాష్ట్ర కార్యాలయం లో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనచారి, కామారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు సంపత్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నరేష్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు



# అందరి దృష్టీ హైకోర్టు వైపు!

(మొదటి పేజీ తరువాయి)

పిటిషన్ పై రేపు హైకోర్టులో విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో బీసీ నాయకులు ఒక్కటవుతున్నారు. ఈ కేసులో రాష్ట్ర మున్నూరు కాపు అపెక్స్ కమిటీ చైర్మన్ గా ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇంప్లీడ్ అయ్యారు. అదే విధంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న కూడా ఇంప్లీడ్ అయ్యారు. బీజేపీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కూడా ఈ కేసులో ఇంప్లీడ్ అయినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీలకు న్యాయం జరగాలని ఆకాంక్షిస్తూనే తాను ఇంప్లీడ్ అయినట్లు చెప్పారు. 56% ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తే అగ్రకులాలకు మంటలేస్తోందని అన్నారు. బీసీల ఎదుగుదలను అగ్రకులా ఓర్వలేక పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టులో తమకు




న్యాయం జరుగుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. రిజర్వేషన్లు వ్యతిరేకిస్తే తరిమి కొడతామని అన్నారను. ఇప్పటి వరకు బీసీ ముఖ్యమంత్రి లేదని అన్నారు. బీసీలు చదువుకున్నప్పటికీ సరిపడా రిజర్వేషన్లు లేక ఉద్యోగాలు రావడం లేదని చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ నిర్ణయానికి మద్దతుగా బీసీ రిజర్వేషన్ల పై దాఖలైన పిటిషన్ లో కాంగ్రెస్ అధికార ప్రతినిధి చరణ్ కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ కూడా ఇంప్లీడ్ అయ్యారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడిని తీవ్రంగా ఖండించండి

## అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు



పరివర్తన ఆవాజ్ మహబూబాబాద్.: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ గారు సుప్రీం కోర్టులో అత్యున్నత ధర్మాసనం ఆసినులై ఉన్నప్పుడే భారతదేశ న్యాయ వ్యవస్థను కించపరిచే విధంగా దాడికి పాల్పడిన మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కుల, మత, వర్గ,వర్ణ వివక్ష వ్యతిరేకంగా భారత రాజ్యాంగాన్ని, శాసనాలను అనుసరించి భారత ప్రజలకు అత్యున్నత ప్రజాస్వామ్య రాజ్యాంగం హక్కులను కల్పిస్తున్నటువంటి సుప్రీంకోర్టునీ అవమానించడం ఎంత వాటికి సమంజసమని ఆయన అన్నారు, మనుధర్మ శాస్త్రాన్ని , సనాతన ధర్మాన్ని పాటించలేదు అని ఈ విధంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై ఎంత ధైర్యం ఉంటే ఈ దేశంలోని మతోన్మాదులు ఇంతటి దుశ్చర్యకు పాల్పడాలి , ఈ దేశ రాజ్యాంగమే ఈ దేశానికి,ప్రజలకు రక్ష అని ఆయన అన్నారు, సనాతన ధర్మంనీ ఈ దేశ ప్రజలు పాటించాల్సినటువంటి అవసరం లేదని ఆయన అన్నారు , ప్రపంచంలో అత్యున్నత ప్రజాస్వామ్య లిఖిత్వపూర్వక రాజ్యాంగాన్ని భారత ప్రజలు గౌరవించాలని,ఈ దేశంలోని ప్రభుత్వాలు, న్యాయ స్థానాలు, ప్రజలు ప్రజాస్వామ్యత భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తాయి తప్ప సనాతన ధర్మంనీ కాదు అని ఆయన అన్నారు భారతదేశ రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు ప్రజాస్వామ్య రాజ్యాంగం అని గౌరవిస్తుంటే మనదేశంలోని కొంతమంది మతోన్మాద వ్యక్తులు ఈ విధంగా భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సనాతన ధర్మాన్ని పాటించడం లేదని భారత సుప్రీంకోర్టు అత్యున్నత ధర్మపీఠంపై కూర్చున్న సిజెఐ పై దాడికి పాల్పడడాని తీవ్రంగా ఖండించాలన్నారు, సీజే పై ఈ విధమైన దాడి జరిగితే దేశ సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి ఆయన అన్నారు ఈ దేశలోనీ ప్రజలు రాజ్యాంగా హక్కులను అడిగితే ఏం జరుగుతుందో ప్రజల ఆలోచించాలి అని కోరుతున్నాం దేశ ప్రజలందరూ ఇలాంటి వ్యక్తుల యొక్క చర్యలను ఖండించి భారత రాజ్యాంగమే ఈ భారతదేశానికి రక్షా అని చాటి చెప్పాలని అంబేద్కర్ యువజన సంఘం పక్షాన కోరుతున్నాం ఈ చర్యలకు పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఈ లాంటివి ఉత్పన్నం కాకుండా చూడాలని కోరుతున్నా ఈ విలేకరుల సమావేశంలో ఎడ్ల రాజేందర్, మొగిలి వెంకన్న బాదం రాజేష్, అంకెపాక కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన కలెక్టర్



కామారెడ్డి, పరివర్తన ఆవాజ్ : మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా కేంద్రంలో గల ఎలక్షన్ గోడౌన్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ తో కలిసి సందర్శించి ఈవీఎంలను భద్రపరిచిన గదుల వద్ద రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా ఈరోజు ఇవిఎం గోడౌన్ సందర్శించి రక్షణ చర్యలను పరిశీలించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఇవేం గోడౌన్లో సిసి కెమెరాలు 24 గంటలు పని చేసేలా చూడాలని, ఇసిఐ మార్గదర్శకాలు ప్రకారం నిరంతరం బందోబస్తు నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి తాసిల్దార్ జనార్ధన్, ఎలక్షన్ డిటి తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి వాల్మీకి జయంతి వేడుకలు

కామారెడ్డి పరివర్తన ఆవాజ్ :మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాకవి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "మహర్షి వాల్మీకి ఆదికవి, ఆయన రచించిన రామాయణం నిత్యనూతన గ్రంథం. ఆయన చూపిన సత్యం, ధర్మం, న్యాయం మార్గం ప్రతి మనిషి జీవనానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, డిఎస్సీడీవో వెంకటేష్, డిఎం డబ్ల్యూ సతీష్ యాదవ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ , నరేష్ , అశ్వాక్, జీవన్, శాంతయ్య, స్వామి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## హత్య చేసిన నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ తరలించిన పోలీసులు



మెదక్, పరివర్తన ఆవాజ్ :పాత కక్షలు నేపథ్యంలో ఒకరిని హత్య చేసిన కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు : మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో సోమవారం ఉప్పరి యాదగిరి అనే వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు బండరాయితో కొట్టి హత్య చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. అయితే ఉప్పరి యాదగిరి అనే వ్యక్తికి వారి బంధువుల తో గొడవలు ఉన్న కారణంగా ఈ హత్య జరిగినట్టు పోలీసులు నిర్ధారించారు. గతంలో ఒక దొంగతనం కేసులో తమను అన్యాయంగా ఇరికించాడని, శ్యాములు తమ్ముడు సిద్ధరాములు గతంలో యాదగిరి తో కొట్టి చంపే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి, ఎల్లం అనే వ్యక్తి భార్యను యాదగిరి వేధింపులకు గురి చేస్తున్నాడని దీంతో ముగ్గురు వ్యక్తులు కలిసి సోమవారం ఇంటి వద్ద ఉన్న యాదగిరిపై కర్రలతో దాడి చేసి తలపై బండరాయితో కొట్టి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితులైన ఉప్పరి శ్యాములు, ఉప్పరి రాములు, ఉప్పరి ఎల్లం అనే వ్యక్తులను అరెస్టు చేసి నేడు రిమాండ్ తరలిస్తున్నట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకట్ రాజా గౌడ్ పాల్గొన్నారు.

## యు ఎస్ ఎఫ్ ఐ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ




పరివర్తన ఆవాజ్ : యుఎస్ఎఫ్ఐ కామారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా. నాగల సతీష్. కందుకూరి మధు. సహాయ కార్యదర్శిగా మహేష్ ఉపాధ్యక్షులుగా. నందు యూఎస్ఎఫ్ఐ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులను యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధాల నాగరాజు. పత్రిక సమావేశంలో ప్రకటించడం జరిగింది.. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధార నాగరాజు. మాట్లాడుతూ విద్యారంగా సమస్యల పరిష్కారం కొరకు యుఎస్ఎఫ్ఐ నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహించడాన్ని చూస్తూ అనేకమంది విద్యార్థులు యువకులు, ఆకర్షితులై యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో పనిచేయడం కొరకు ముందుకు వస్తున్నారని అన్నారు. అలాగే యూఎస్ఎఫ్ఐ భగత్ సింగ్ ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, విద్యార్థుల్లో చైతన్యాన్ని పెంపొందిస్తూ, సామాజిక సమస్యల పట్ల అవగాహన కలిగిస్తూ, ఒక అత్యున్నతమైన సమాజ నిర్మాణం కొరకు విద్యార్థుల్ని,యువకులను, ప్రజలను తయారు చేస్తుందని అన్నారు. అలాగే కామారెడ్డి నగరంలో అనేక సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ విద్యా సంస్థలు అనేకమంది మేధావులను సమాజానికి అందించిన ఘనత గల జిల్లా అని, అన్నారు అనేక విద్యారంగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి పోరాట మార్గమే సరైందని,నూతనంగా ఏర్పడిన కామారెడ్డి. కమిటీ, ఆ రకమైనటువంటి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు నాగల సతీష్, కందుకూరి మధు కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దేవర నందు. తోట నరేష్. మహేష్. నర్సింలు. నరేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ ముందు డైలీవేజ్ వర్కర్ల ఆందోళన



పరివర్తన ఆవాజ్ :తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వైజ్, కాంటినిజెంట్ వర్కర్ల జేఏసి ఆధ్వర్యంలో మంగళవారం మెదక్ లోని హాస్టల్ ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా డైలీ వేజెస్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పాపారావ్ మాట్లాడుతూ 64 జీవో ను సవరించి 2014 నాటికి ఐదేండ్లు సర్వీస్ ఉన్న వారందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించేందుకు ట్రెజరీ లకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూ పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికులను పెంచలన్నారు. పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం, ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. కార్మికులకు రూ 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని కోరారు. ఏండ్ల తరబడి అనేక సమస్యలతో సతమతమవుతున్నామని, వేంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి జె. సునంద కోశాధికారి ఏ. మాధవి సలహాదారు నూనె శేఖర్ ఉపాధ్యక్షులు డి. సువర్ణ సభ్యులు భూలక్ష్మి,జ్యోతి, పెంటమ్మ,రజిత,కిషన్,సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై వివక్షత చూపుతున్న ముద్దన ప్రకాష్ రావు పై చర్యలు తీసుకోవాలి..

### ఎమ్మార్వో కు, సిఐకు ఫిర్యాదు చేసిన దళిత సంఘ నాయకులు..

కాకినాడ అక్టోబర్ 07 పరివర్తన ఆవాజ్ న్యూస్ : కాకినాడ రూరల్ సర్పవరం గ్రామం లో దళితులు స్మశానంలో నీటిని వాడకూడదు అంటూ వేరే గా ఏర్పాటు చేయాలని గ్రామ సభలో సర్పవరం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు ముద్దన ప్రకాష్ రావు పై చర్యలు తీసుకోవాలని గ్రామసభ లో మాట్లాడినందుకు మాట్లాడించిన అధికారిపై కూడా చర్య తీసుకోవాలని ఎమ్మార్పీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సవరం చిట్టి బాబు మాదిగ మరియు వల్లూరి నాని మాదిగ లు తెలిపారు. గతంలో కూడా ఇదే గ్రామంలో నేరేలమ్మ జాతర సమయంలో దళితులపై వివక్షతగా కొట్టి దళితుడు భార్యని కాళ్లతో పొత్తు కడుపులో తనడం జరిగిందని దీనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదు జరిగిందని గుర్తు చేశారు. కాసులు కురిపించి కేసును తప్పుదోవ పట్టించారని అన్నారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామం లో ఇటీవల గ్రామసభ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు

## నా గెలుపుకు కృషి చేయాలి



బిబిపేట్, పరివర్తన ఆవాజ్ : మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింగ్ మాట్లాడుతూ.... కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల్ లో రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చే సూచనలు ఉంటే 8వ తేదీ నాడు బీసీలకు అనుకూలంగా అవకాశాలు వస్తే కోటికి సిద్ధమని జెడ్పి సర్పంచ్ ఆశిస్తున్నట్టు తెలపడం మాజీ ఎంపీటీసీగా.. చేసినందున ఎంతో కొంత అనుభవం ఉన్నది కావున ప్రజలు ఆలోచించి ప్రజల ఆశీర్వాదానే ముఖ్యమైనదని ప్రజలు తీర్పును అంగీకారం ఇస్తామని మాజీ ఎంపీటీసీ కొరివి నర్సింలు మాట్లాడుతూ ఎక్కడ ఏమి జరుగుతున్నాయని అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎంపీటీసీ చేసి మళ్లీ అదే చేయాలంటే వేరే వ్యక్తులకు కూడా అవకాశం ఇవ్వాలని నా మనస్ఫూర్తిగా అనుకుంటున్నాం ఎవరికీ అయినా మనం ఛాయిస్ కావద్దు బిబిపేటలో ఎవరైనా ప్రశ్నిస్తే మీరు చేశారన్న మాకు మద్దతుగా నిలబడండి ఏ పార్టీ అయినా ప్రజలు పార్టీల పరంగా కాకుండా ప్రజల ఆశీర్వాదాలు మళ్లీ చెప్తున్నా ప్రజలలో మనము ఉంటే ప్రజలే మన పనులు నచ్చితే 100% ప్రజా తీర్పును గౌరవిస్తామని తెలుపుతున్నాం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులకు పేరుపేరునా నమస్కరిస్తూ అందరు ఆశీర్వాదం వల్ల పోయినసారి అవకాశం ఇచ్చిర్రు అందరికీ పేరుపేరునా నమస్కరిస్తూ ఆ గెలుపు నాది కాదు ప్రజలు మీరిచ్చిన గెలుపు కావున అడగడం చిన్న ఆశ కలిగింది కాబట్టి జనాలలో తీసుకపోవడం బరిలో ఉన్నానని మీ ఆశీర్వాదాలు ఉంటే బ్రహ్మాండంగా సేవకుని ఇంతవరకు నేను చేసిన దాంట్లో తప్పు కూడా మీకు ఏమన్నా అనిపిస్తే మీకు కూడా అంగీకారమే ఏది చేసినా ప్రజలు నిర్ణయం తీసుకున్న ప్రకారమే మెలుగుతానని ప్రజల అండదండలు ఉండాలని కోరుకుంటున్నా ఎన్నికల బోర్డు నిబంధన ప్రకారం ప్రెస్ మీట్ లేకపోవడం వల్ల పెట్టలేక పోతున్నా

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్‌పై దాడి

### కామారెడ్డి బార్ అసోసియేషన్ (న్యాయవాదులు) విధులు బహిష్కరణ






కామారెడ్డి పరివర్తన ఆవాజ్ న్యూస్ : సీజేఐ బిఆర్ గవయ్ పై యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది ముమ్మాటికి రాజ్యాంగంపై దాడియే అని నంద రమేష్ అధ్యక్షులు అన్నారు. బార్ అసోసియేషన్ కామారెడ్డి సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై న్యాయవాది ముసుగు ఒక సనాతన వాది కోర్ట్ హల్ లో న్యాయవాదులందరూ చూస్తుండగా దాడికి యత్నించడం అత్యంత హేయమైన దుర్మార్గమైన చర్య దీన్ని కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. ఆ దాడి స్వతంత్ర్య న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు. భారత రాజ్యాంగపై దాడి అని ఈ సందర్భంగా తెలియజేస్తూన్నాం అని అన్నారు. నంద రమేష్ అధ్యక్షులు బార్ అసోసియేషన్ కామారెడ్డి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై న్యాయవాది ముసుగు వేసుకున్న ఒక సనాతన వాది కోర్టు హాల్లో న్యాయమూర్తులు అందరూ చూస్తుండగా దాడికి యత్నించ్చాడు అత్యంత హేయమైన దుర్మార్గమైన చర్య దీన్ని కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తూ విధులు బహిష్కరించడం జరిగింది. ఆ దాడి స్వతంత్ర న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు భారత రాజ్యాంగం పై దాడి అని ఈ సం దర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. రాజ్యాంగం కొనసాగిస్తున్న కొన్ని పార్టీలు సంస్థలు భారత రాజ్యాంగాన్ని గౌరవించడం అమలు చేయడం వారికి ఇష్టం లేనట్టుగా ఈ చర్య మరోసారి రుజువు చేసింది. కావున సనాతనవద దుష్ట శక్తులను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ప్రజలందరికీ ఈ సందర్భంగా కోరుతున్నాము జిల్లాలోని కోర్టు విధులను బహిష్కరిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ సీనియర్ నాయకులు జగన్నాథం , శంకర్ రెడ్డి , వెంకట్రామిరెడ్డి , క్యాతం సిద్ధిరాములు , ఆజాద్ , మురళి , సురేందర్ రెడ్డి , గోవిందరావు , వేణుగోపాల్ వేణుప్రసాద్ , ఆన్సర్ అలీ , బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరివర్తన ఆవాజ్

## సంపాదకీయం

బుధవారం 08, అక్టోబర్ 2025

## రైతు క్షేమమా ట్రంప్ స్నేహమా ఏది ముఖ్యం

అంతర్జాతీయ ఆర్థిక, వాణిజ్య ఒప్పందాలు, వాటికి సంబంధించిన సంస్థలు అన్నీ సంపన్న దేశాల ప్రయోజనాల కోసమే ఉన్నాయన్నది కాదనలేని నిజం. కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు పేద, వర్ధమాన దేశాల మీద అభివృద్ధి చెందిన దేశాల పెత్తనాన్ని బలోపేతం చేయడానికే అవి అవతరించాయి. అప్పటికీ సంతృప్తి చెందని అమెరికా ఈ ఒప్పందాలు నిర్దేశించిన నియమాలను కూడా కాలరాస్తున్నది. అమెరికా తన రైతులకు భారీ సబ్సిడీలు ఇస్తూ, వారు పండించిన పంటలను తక్కువ ధరలకు ఎగుమతి చేసుకొని లాభపడేలా చూస్తున్నది. ఇది వర్ధమాన దేశాల్లో వ్యవసాయ సంక్షోభాన్ని సృష్టిస్తున్నది. ఇంకా జన్యుమార్పిడి పంటల భారీ ఎగుమతి, వాణిజ్య పంటల సాగును మితి మించి ప్రోత్సహించడం వంటి చర్యలతో అమెరికా వంటి సంపన్న దేశాలు పేద దేశాల సాగు వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఆహారభద్రతకు హాని తెస్తున్నాయి. అంతర్జాతీయ ఒప్పందాలు ఎంతగా సంపన్న దేశాలకు, బహుళజాతి కార్పొరేట్ సంస్థలకు దాస్యం చేస్తున్నప్పటికీ వర్ధమాన దేశాల మేలు కోరి ఒకటీ అరా నియమాలను చేర్చకపోలేదు. 1995లో ఏర్పాటైన ప్రపంచ వాణిజ్య సంస్థ సభ్యదేశాలు పరిమిత సుంకాలకు కట్టుబడాలనే నియమాన్ని విధించింది. ఈ సుంకాలను దాటాలంటే చర్చలు తప్పనిసరి అనే నిబంధననూ చేర్చింది. ఈ ప్రకారం అమెరికా అన్ని రకాల విదేశీ సామగ్రి పైన సగటున 3.4 శాతానికి మించి సుంకాలను విధించకూడదు. అయితే చివరకు ఈ నిబంధనలన్నీ ఏనుగును పురికొస తాళ్ళతో బంధించినట్లే అయ్యింది. అమెరికా విశృంఖలత్వాన్ని ఆపే శక్తి వీటికి కొరవడింది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఇండియా తదితర వర్ధమాన, పేద దేశాలకు కొన్ని వెసులుబాట్లు కల్పించింది. వాటినే ప్రత్యేక వెసులుబాట్లు గా పరిగణిస్తారు. విదేశీ వస్తువుల మీద తాము విధించే అధిక సుంకాలను క్రమక్రమంగా తగ్గించే అవకాశాన్ని ఈ నిబంధన అభివృద్ధి చెందుతున్న దేశాలకు కల్పించింది. దేశీయ కీలక రంగాలను సంపన్న దేశాల సరకుల దాడి నుంచి కాపాడుకోవడంలో ఇండియాకు ఈ ఎస్‌టీడీ ఉపయోగపడుతున్నది. ఆర్థిక బలహీన దేశాలు తమ వ్యవసాయాది రంగాలను కాపాడుకోడానికి సంపన్న దేశాల ఉత్పత్తులపై అధిక సుంకాలు వసూలు చేయడానికి ఈ వెసులుబాటు అవకాశమిస్తున్నది. ఇండియా భారీ సుంకాలు విధిస్తున్నదని ట్రంప్ గగ్గోలు పెట్టడానికి ఇదే కారణం. ఇవి నియమబద్ధ సుంకాలు. ఇండియాతో వాణిజ్య లోటు తగ్గించుకోడానికి స్టీల్ దిగుమతుల మీద 25శాతం, అల్యూమినియం మీద 10 శాతం సుంకాలను అమెరికా విధించి ఉంది. అమెరికా వాణిజ్య చట్టం 232 సెక్షన్ కింద జాతీయ భద్రతావసరాల కోసం వీటిని విధించినట్టు చెప్పుకున్నది. వాణిజ్య ఒప్పందాలను జాతీయ భద్రత పేరుతో ఉల్లంఘించడం అక్రమమని ప్రపంచ వాణిజ్య సంస్థ తీర్పు ఇచ్చింది. అయినా అమెరికా దూకుడు ఆగలేదు. వాణిజ్య రంగంలో ఇండియాను బూటు కాళ్ళతో తొక్కిపట్టి తన షరతులకు అంగీకరింపజేయాలని ట్రంప్ తెగబడుతున్నాడు. ప్రధాని మోదీ తన సన్నిహిత మిత్రుడు అంటూనే భారతీయ సరకులపై 25శాతం సుంకంతోబాటు రష్యా నుంచి క్రూడాయిల్‌ను కొంటున్నందుకు అదనంగా మరి 25శాతం, మొత్తంగా 50 శాతం సుంకాలను విధించాడు. ట్రంప్ విధించిన ఈ 50శాతం సుంకాలు అమెరికాకు భారతీయ ఎగుమతులను దారుణంగా దెబ్బతీస్తున్నాయి. ఆగస్టు 6 వరకు 10 శాతం సుంకాలనే భరించిన ఇండియా ఆ నెల 27 వరకు 25 శాతం, ఆ తర్వాత నుంచి 50 శాతం సుంకాలను చెల్లిస్తున్నది. ఈ విధంగా అధిక సుంకాల భారం ఆగస్టులో పరిమితమే అయినప్పటికీ ఆ కొద్ది రోజుల్లోనే ఇండియా నుంచి అమెరికాకు స్మార్ట్ ఫోన్ల ఎగుమతులు 58శాతం తగ్గిపోయాయి, మందుల ఎగుమతులు 13.3శాతం పతనమయ్యాయి. అల్యూమినియం 19శాతంబీ ఇనుము, స్టీలు 13.1 శాతంబీ రాగి 10.2 శాతం పడిపోయాయి. రొయ్యల వంటి సముద్ర ఆహారోత్పత్తుల ఎగుమతులు 43.8శాతం దెబ్బతిన్నాయి. ఈ అన్ని రంగాల్లోను దేశంలో ఉద్యోగాలు గణనీయంగా మాయమయ్యాయి. నిరుద్యోగం ప్రబలుతున్నది. వాస్తవానికి ఇండియాపై ట్రంప్ కోపానికి కారణం మనం రష్యా నుంచి ఆయిల్ కొనడం ఒక్కటే కాదని, అమెరికా నుంచి జన్యు మార్పిడి మొక్కలను (మొక్కజొన్న) కొనుగోలు చేయకపోడమేనని స్పష్టపడిపోయింది. '140 కోట్ల జనాభా గల ఇండియా అమెరికా నుంచి ఒక బషేల్ (27.2 కిలోలు) మొక్కజొన్న కొనలేదా?' అని అమెరికా వాణిజ్య మంత్రి హొవర్డ్ లూత్నిక్ హుంకరించాడు. 'ఇండియా మెడలు వంచి అమెరికా మొక్కజొన్నను కొనిపిస్తాం చూడండి' అని గాండ్రించాడు. ప్రపంచంలోని అత్యధిక మొక్కజొన్న ఉత్పత్తిదార్లలో ఇండియా ఐదవ స్థానంలో ఉంది. దాని పంటే దానికి ఎక్కువైపోతున్నప్పుడు దానిని దిగుమతి చేసుకోవలసిన అవసరం ఇండియాకు లేదు. ఇండియాలో 50 కోట్లమంది వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్నారు. ఇలాంటప్పుడు అధిక సబ్సిడీల చౌక వ్యవసాయోత్పత్తులను అమెరికా నుంచి దిగుమతి చేసుకొని దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసుకోడం అంటే తానెక్కిన కొమ్మను నరుక్కోడమే అవుతుంది. ట్రంప్ ప్రకటించిన ఏకపక్ష టారిఫ్ యుద్ధం అమెరికాకు మేలు చేయకపోగా తీవ్ర సంక్షోభాన్ని దాని మెడకు చుడుతున్నది. ధరలు పెరిగిపోయి అమెరికా పౌరుల జేబులు గుల్ల అయ్యే పరిస్థితి తలెత్తింది. చైనా మీద సుంకాలు పెంచడంతో అమెరికా నుంచి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకోవడం అది మానుకున్నది. ప్రపంచంలో పండే సోయాబీన్ పంటలో 60శాతాన్ని చైనా దిగుమతి చేసుకుంటున్నది. ఇందులో సగం అమెరికా నుంచే కొనేది. ఇప్పుడు అది అమెరికా నుంచి కొనడం మానేసింది. ఆ మేరకు సోయాబీన్‌ను బ్రెజిల్ నుంచి కొంటున్నది. దీనితో అమెరికా రైతు నష్టాల్లో కూరుకుపోయాడు. ముఖ్యంగా ట్రంప్ మద్దతుదార్లు, మితవాద రైతులు అత్యధికంగా ఉన్న మధ్య అమెరికా రాష్ట్రాల (లోవా, నెబ్రెస్కా, కన్సాస్ తదితర రాష్ట్రాలు) సోయాబీన్, మొక్క జొన్న పంటలకు ఎగుమతి ద్వారాలు మూసుకుపోయాయి. దీనితో ఇండియాను భయపెట్టి తన జన్యు మార్పిడి మొక్కజొన్నను కొనుగోలు చేసేలా ఒప్పించాలని అమెరికా అన్ని ఉపాయాలను ప్రయోగిస్తున్నది. అమెరికా రైతు వర్గం చాలా బలమైనది.

## దారీ తెన్నూ లేని పరిస్థితిలో పెట్టుబడిదారీ వ్యవస్థ




ఆధారపడాలి. ఆ క్రమంలో ఒక్కోసారి ఓటమి చవి చూసి అధికారాన్ని కోల్పో వచ్చు కూడా (స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగే పరిస్థితులలో). ఐతే, నయా ఫాసిస్టు శక్తులు ఎన్నికలలో అధికారాన్ని కోల్పోయి ఆ స్థానంలో ఫాసిస్టు-వ్యతిరేక శక్తులు అధికారంలోకి వస్తే, నయా ఉదారవాద సంక్షోభాన్ని అధిగమించడానికి అవి నయా ఉదారవాద వ్యవస్థ నుండి బైటకు రావలసి వుంటుంది (సంక్షోభాన్ని అధిగమించాలంటే ఇది తప్పనిసరి). అలా కాకుండా ఫాసిస్టు-వ్యతిరేక శక్తులు కూడా నయా ఉదారవాద చట్రం పరిధిలోనే పాలన కొనసాగిస్తే అప్పుడు నయా ఫాసిస్టులు మళ్ళీ అధికారంలోకి వస్తారు. అమెరికాలో ట్రంప్ ఆ విధంగానే మళ్లీ అధికారంలోకి వచ్చాడు. నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థ ముందున్న దారి మూసుకుపోయిందన్న దానికి మొదటి సూచిక నయా ఫాసిజం బలపడడం అయితే, రెండో సూచిక ట్రంప్ ప్రభుత్వం భారీ స్థాయిలో సుంకాలను విధించడం. నయా ఉదారవాద విధానానికి కీలకమైనది దేశాల ఎల్లలను దాటి పెట్టుబడులు స్వేచ్ఛగా సంచరించ గలగడం. ఇప్పుడు కూడా అందుకు ఎటువంటి ఆటంకాలూ ఎదురవడంలేదు. కాని ట్రంప్ ఏకపక్షంగా సుంకాలను భారీగా విధించడం అనేది ఒకమేరకు నయా ఉదారవాద సూత్రాల నుండి వెనక్కి పోవడమే ఔతుంది. స్వేచ్ఛా వ్యాపారం, స్వేచ్ఛగా పెట్టుబడుల ప్రవాహం కొనసాగితే అభివృద్ధి జరుగుతుందని నయా ఉదారవాదం ప్రచారం చేసింది కాని అమెరికాలో ఉపాధి అవకాశాలు ఏమాత్రమూ మెరుగుపడలేదు. ఇప్పుడు ట్రంప్ సుంకాలను పెంచుతున్నది అమెరికాలో ఉపాధి అవకాశాలను పెంచుకోవడం కోసమే. ఐతే సుంకాలను ఇలా భారీగా పెంచినందువలన ఇప్పుడు అమెరికాలో ఉన్న నిరుద్యోగం వాస్తవంగా తక్కిన దేశాలకు ఎగుమతి అవుతుంది. తక్కిన దేశాలను దెబ్బ తీసి అమెరికా తన దేశంలో ఉపాధి అవకాశాలను పెంచుకోడానికి ప్రయత్నిస్తోంది. తక్కిన దేశాలను దెబ్బ తీసి తన ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచుకోవాలనే ప్రయత్నాలు 1930 దశకంలోని మహా మాంద్యం కాలంలో కూడా జరిగాయి. అప్పుడు ఇతర దేశాలతో పోటీపడి కరెన్సీ మారకపు విలువను తగ్గించుకుని దాని ద్వారా ఎక్కువ మార్కెట్ వాటాను చేజిక్కించుకోవాలని ప్రయత్నించారు. కాని ఆ ప్రయత్నం సఫలం కాలేకపోయింది. అది అమెరికా కాబట్టి ఏకపక్షంగా నయా ఉదారవాద వ్యవస్థ చట్రం నుండి ఇలా పాక్షికంగా వెనక్కి తగ్గి సుంకాలను పెంచడం జరిగింది. అదే వేరే ఏ ఇతర దేశమైనా ఇదే పని చేసి వుంటే అది ఈ పాటికి "మదుపుదారుల విశ్వాసాన్ని" కోల్పోయి వుండేది. అంటే ఆ దేశం నుండి పెట్టుబడులు బైటకు నిష్క్రమించి వుండేవి. అదే జరిగితే అప్పుడు ఆ దేశపు కరెన్సీ విలువ అమాంతం కుప్పకూలి వుండేది. అమెరికన్ డాలర్‌కు ఇప్పటికీ ఎంత శక్తి ఉందంటే, అది నయా ఉదారవాద చట్రం నుండి పాక్షికంగా వెనక్కి పోయినా, ఆ డాలరు విలువ యూరోతో పోల్చితే ఒక సంవత్సరం కాలంలో కేవలం 4.57 శాతం మాత్రమే తగ్గింది. ట్రంప్ ప్రభుత్వం ఆశించినంత మేరకు అమెరికాలో ఉపాధి అవకాశాలు పెరగకపోవచ్చు. తక్కిన దేశాలు ఎటువంటి ప్రతీకార చర్యలూ చేపట్టకపోయినా, దిగుమతి సుంకాలను భారీగా పెంచినందువలన అలా దిగుమతయ్యే సరుకుల ధరలు పెరిగి అమెరికాలో ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ఆ మేరకు అధిక సుంకాల ద్వారా అమెరికాకు కలిగే రక్షణకు పరిమితి ఏర్పడుతుంది. కాని అమెరికా విధించిన అధిక సుంకాలు తక్కిన ప్రపంచంలో సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేయడం ఖాయం (ఈ అధిక సుంకాల తాకిడిని తట్టుకోడానికి తక్కిన దేశాలు తమ ఆర్థిక వ్యూహాలలో ఏవైనా మార్పులు చేయగలిగితే తప్ప. అలా చేయగలిగే అవకాశాలు కూడా తక్కువే). పెట్టుబడి దారీ విధానం ఎప్పుడూ తాను స్వేచ్ఛకు, ప్రజాస్వామ్యానికి ప్రతినిధిని అని చెప్పుకుంటుంది.

ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రయాణిస్తున్న దారి మూసుకు పోయింది. నయా ఉదారవాద వ్యవస్థలో నడిచే ప్రతీ దేశంలోనూ తీవ్రంగా పెరిగిపోయిన ఆదాయాల వ్యత్యాసాలు వ్యవస్థలో మాంద్యం ఏర్పడడానికి దారితీశాయి. ధనికులతో పోల్చితే పేదలకు వచ్చే ఆదాయంలో ఖర్చు చేసే శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. అందుచేత ధనిక, పేద తరగతుల ఆదాయాల మధ్య వ్యత్యాసాలు పెరిగితే అప్పుడు ఉత్పత్తి సామర్థ్యం పెరిగినంత వేగంగా వినిమయం పెరగదు. అందువలన వృద్ధి రేటు మందగిస్తుంది. దాని వలన నిరుద్యోగం మరింత పెరుగుతుంది. 2008లో అమెరికాలో రియల్ ఎస్టేట్ బుడగ పేలిపోయినప్పటి నుంచీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ పరిస్థితిలోనే ఇరుక్కుపోయింది. రియల్ ఎస్టేట్ బుడగ పెరుగుతున్నంత కాలమూ ఆర్థిక మాంద్యం ఏర్పడకుండా ఆపింది. ఒక్కసారి అది పేలిపోగానే ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మాంద్యం ఆవరించింది. రెండవ ప్రపంచ యుద్ధం అనంతర కాలంలో ఆర్థిక మాంద్యాన్ని నివారించడానికి రెండు ప్రామాణికమైన పద్ధతులను అనుసరిస్తూ వచ్చారు. ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం మాంద్యాన్ని నివారిస్తుంది. ఆ వ్యయాన్ని భర్తీ చేయడానికి ద్రవ్యలోటుని పెంచడమో లేక సంపన్నుల మీద అదనంగా పన్నులు విధించడమో చేసేవారు. ఆర్థిక వ్యవస్థ విస్తరించాలంటే ఈ రెండు మార్గాలే ఉన్నాయి. కాని, నయా ఉదారవాదం ఈ రెండు మార్గాలలో దేనినీ అనుమతించదు. నయా ఉదారవాద శకంలో పెత్తనం చెలాయిస్తున్న అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అటు ద్రవ్య లోటునూ పెంచడానికి అనుమతించదు. ఇటు ధనికుల మీద అదనపు పన్నులు విధించడానికీ ఒప్పుకోదు. అందుచేత ఈరోజు పెట్టుబడిదారీ వ్యవస్థ ముందున్న దారి మూసుకుపోయిందంటే అది నయా ఉదారవాదం వలన ఈ వ్యవస్థలో ఏర్పడిన మాంద్యం వల్లనే. అందువల్లే నిరుద్యోగం పెద్ద ఎత్తున పెరిగిపోయింది. ఆ నిరుద్యోగాన్ని నివారించడం ఈ నయా ఉదారవాద చట్రం పరిధి లోపల సాధ్యపడదు. పోనీ, ఈ నయా ఉదారవాద చట్రాన్ని వదిలిపెట్టి పెట్టుబడిదారీ వ్యవస్థలోనే మరొక కొత్త దారి వెతుక్కుందామా అంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం కొనసాగుతూ వున్నంత కాలం అది కూడా సాధ్యం కాదు. ప్రపంచ వ్యాప్తంగా దేశాల ఎల్లలను దాటి స్వేచ్ఛగా పెట్టుబడి సంచరించడానికి ఎటువంటి ఆంక్షలను పెట్టినా, అందుకు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒప్పుకోదు. ఇలా పెట్టుబడిదారీ వ్యవస్థ ముందు దారి మూసుకుపోయిన పరిస్థితిని చారిత్రిక నేపథ్యంలో చూడాలి. 19వ శతాబ్దంలో యూరప్ ఖండంలో పెట్టుబడిదారీ వ్యవస్థ చాలా కాలం పాటు ఊపుగా ముందుకు పోయింది. దాదాపు మొదటి ప్రపంచ యుద్ధం జరిగేదాకా ఈ ఊపు కొనసాగింది. ఐతే ఈ వృద్ధి తక్కిన ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి, ముఖ్యంగా తమ ఆధీనంలో ఉన్న వలస దేశాల నుండి, వనరులను, ముడిసరుకులను ఎక్కువ భాగం ఉచితంగా దోచుకోవడం మీద ఆధారపడి నడిచింది. ఇంకా పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రవేశించని పూర్వ సమాజాల లోకి చొరబడి అక్కడి మార్కెట్లను కొల్లగొట్టే క్రమంలో పారిశ్రామిక పెట్టుబడి తొలుత బ్రిటన్ నుండి తక్కిన యూరప్ ఖండానికి, ఆ తర్వాత అక్కడి నుండి యూరోపియన్లు ఎక్కువగా వలసలు పోయి ఆక్రమించుకున్న కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా దేశాలకు పెట్టుబడిదారీ వ్యవస్థను విస్తరింపజేసింది. ఇలా దాదాపు ఒక శతాబ్దం పాటు కొనసాగిన పెట్టుబడిదారీ వృద్ధి తమ వలసల నుండి, అర్ధ వలస దేశాల నుండి ముడి సరుకుల ఎగుమతులు ఊడ్చిపెట్టుకు పోవడంతో, భారతదేశం, చైనా వంటి దేశాల మార్కెట్లు కుదించుకు పోవడంతో నిలిచిపోయింది. ఇలా బైటనుండి ముడి సరుకులను కొల్లగొట్టుకు రావడం, వెనుకబడిన దేశాల మార్కెట్లను ఆక్రమించుకోవడం మీద ఆధారపడి కొనసాగిన పెట్టుబడిదారీ అభివృద్ధి ఆ రెండు రకాల ప్రేరణలూ అంతరించిపోవడంతో మాంద్యంలో పడింది. రెండు ప్రపంచ యుద్ధాల నడిమి కాలంలో చాలా కాలంపాటు కొనసాగిన మహామాంద్యం దీనినే వ్యక్తం చేస్తుంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు కొత్త ప్రేరణ లభించింది. అదే ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం. దీనిమీద ఆధారపడి చాలా కాలం పాటు పెట్టుబడిదారీ వృద్ధి కొనసాగింది. దీనినే పెట్టుబడిదారీ దశ స్వర్ణయుగం" అని అభివర్ణిస్తారు. దాదాపు 1945 నుంచి 1980 దశకం దాకా కొనసాగిన ఈ వృద్ధి ఆ తర్వాత, నయా ఉదారవాద విధానాల ప్రవేశంతో ఇబ్బందుల్లో పడింది. ఈ నయా ఉదారవాద విధానాలు ఆర్థిక వ్యవస్థల్లో ప్రభుత్వ ప్రత్యక్ష జోక్యాన్ని అంగీకరించవు. అందుచేత ప్రభుత్వ వ్యయం, ఆర్థిక వ్యవస్థ మీద ప్రభుత్వ నియంత్రణ పరిమితులకు లోనవుతాయి. దాని ఫలితంగా ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థ చవిచూస్తున్న సంకట స్థితి ఏర్పడింది. ఇప్పుడు నెలకొన్న మాంద్యం 1930ల నాటి మహా మాంద్యం అంత లోతైనది, గాఢమైనది కాదు గాని దానితో పోల్చగల పరిస్థితే ఇప్పుడు ఉంది. ఈ చిక్కు పరిస్థితి నుండి బైటపడే దారి ఇంకా ఎక్కడా కానరావడం లేదు. ఇక్కడ లెనిన్ చెప్పినది మనం దృష్టిలో ఉంచుకోవాలి. "పెట్టుబడిదారీ వ్యవస్థకు అసాధ్యం అన్నది ఏదీ ఉండదు" అని ఆయన చెప్పారు. అదే సమయంలో ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థ చవిచూస్తున్న సంకట స్థితిని కూడా మనం తక్కువగా చూడకూడదు. ప్రస్తుత పరిస్థితి రెండు రకాలుగా వ్యక్తం ఔతోంది. మొదటిది: ప్రపంచవ్యాప్తంగా నయా ఫాసిజం ముందుకొస్తోంది. ఫాసిజం అనేది రెండు పునాదుల మీద ఆధారపడి పెరుగుతుంది. అత్యంత తీవ్రమైన నిర్బంధం ఒకటైతే, నిస్సహాయులుగా ఉండే ఏదో ఒక మైనారిటీ తరగతి ప్రజల పట్ల-అది మైనారిటీ మతానికి చెందిన వారు కాని, మైనారిటీ తెగలకు చెందిన వారు కాని-తీవ్ర ద్వేషాన్ని తక్కినవారిలో కలిగించడం రెండవది. ఇలా ద్వేషాన్ని నూరిపోయడం కోసం ఫాసిజం ఆ సమాజంలో అదివరకటి నుంచీ కొనసాగుతున్న హెచ్చుతగ్గులను ఉపయోగించుకుంటుంది. ఆ క్రమంలో తాను గత కాలపు వారసత్వాన్ని పరిరక్షించడానికి పాటుపడుతున్నానన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కలగజేస్తుంది. కాని వాస్తవం అందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఫాసిజం అనేది పెట్టుబడిదారీ వ్యవస్థలో చాలా కాలం తర్వాత మొలకెత్తిన పెడధోరణి. అదేమీ ప్రాచీన కాలపు వారసత్వాన్ని ప్రతిబింబించదు. మెజారిటీ ప్రజల్లో మైనారిటీ ప్రజల పట్ల అది కలిగించే విద్వేష భావన అప్రయత్నంగా ఆ ప్రజల్లోనుండి తలెత్తినది కానే కాదు. గుత్త పెట్టుబడిదారుల సహాయంతో, వారి ప్రయోజనాలను నెరవేర్చడం కోసం పనిగట్టుకుని, కావాలనే ఈ విద్వేషాగ్నిని ఫాసిజం రాజేస్తుంది. ఇందుకు బడా పెట్టుబడిదారీ వర్గం ఆర్థిక సహాయాన్ని, తన ఆధీనంలో నడిచే మీడియా సంస్థల ద్వారా ప్రచారాన్ని అందిస్తుంది. ఆ తోడ్పాటుతో నయా ఫాసిస్టు గ్రూపులు సమాజ జీవితంలో కేంద్ర స్థానాన్ని చేరుకుంటాయి. విద్వేషాన్ని విరజిమ్ముతాయి. ఈ సంక్షోభ కాలంలో గుత్త పెట్టుబడిదారుల ఆధిపత్యానికి ఎదురయ్యే ఎటువంటి సవాళ్ళనైనా తట్టుకోడానికి వీలుగా సమాజంలో ప్రజాభిప్రాయాన్ని దారి మళ్ళిస్తాయి. అణచివేయబడుతున్న తరగతులను నిలువునా చీల్చి, ఆ తరగతులు గుత్త పెట్టుబడి పెత్తనాన్ని సవాలు చేయలేని స్థితిలో పడిపోయేలా చేయడమే నయా ఫాసిజం లక్ష్యం. ఈ సంక్షోభ కాలంలో తారాస్థాయికి చేరిన నిరుద్యోగం ఈ నయా ఫాసిస్టులకు కావలసిన "మూకలను" పోగేయడానికి ఉపయోగపడుతుంది. అందుకు కావలసిన నిధులను గుత్త పెట్టుబడిదారీ వర్గం ఎటూ సమకూరుస్తుంది. 1930 దశకంలో మహా మాంద్యం ప్రభావంతో పెట్టుబడిదారీ ప్రపంచం విలవిలలాడుతున్న సమయంలో జరిగింది ఇదే. మళ్ళీ ఇప్పుడు కూడా జరుగుతున్నది ఇదే. అప్పటికి, ఇప్పటికి తేడా ఏమంటే, ప్రస్తుత కాలంలోని పెట్టుబడిదారీ వ్యవస్థను సంకట స్థితి నుండి బైటపడవేయగల శక్తి ఇప్పటి ఫాసిస్టు శక్తులకు లేదు. అందుకే వాటిని 'నయా' ఫాసిస్టు శక్తులు అంటున్నాం. మహా మాంద్యం కాలంలో అప్పటి ఫాసిస్టు శక్తులు అధికారంలోకి వచ్చిన దేశాల్లో ప్రభుత్వ వ్యయాన్ని విపరీతంగా పెంచివేసి ద్రవ్యలోటును అందుకోసం బాగా పెంచాయి. ఆ ధనంతో సైనిక వ్యయాన్ని బాగా పెంచాయి. అప్పుడు కూడా ఆ యా దేశాల్లోని ద్రవ్య పెట్టుబడి బడ్జెట్ లోని ద్రవ్యలోటును పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఐనప్పటికీ, అప్పటి ఫాసిస్టు ప్రభుత్వాలు తమ దేశాలలోని ద్రవ్య పెట్టుబడి వ్యతిరేకతను పక్కకు నెట్టివేసి తమ సైనిక వ్యయాన్ని పెంచుకున్నాయి. అప్పటి ద్రవ్య పెట్టుబడి ప్రధానంగా ఆ యా దేశాల స్థాయిలోనే ఉండడం వల్ల దాని వ్యతిరేకతను ఆ ప్రభుత్వాలు అధిగమించగలిగాయి. కాని వర్తమాన కాలంలో ద్రవ్య పెట్టుబడిని తన వైఖరిని మార్చుకునేలా, ద్రవ్య లోటు పెంపు పట్ల వ్యతిరేకతను వదులుకునేలా చేయగల సత్తా నయా ఫాసిజానికి లేదు. ఎందుకంటే ఇప్పుడు అది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అయింది. ఆ విధంగా అది అంతర్జాతీయ స్థాయికి బలపడింది గనుకనే అది సామ్రాజ్యవాద దేశాల నడుమ తలెత్తే వైరాలను సైతం అదుపు చేయగలుగుతోంది. వర్తమాన కాలంలో నయా ఫాసిజం యుద్ధాలలోకి దిగకపోయే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయన్నది వాస్తవం. అందుచేత అది తన అధికారాన్ని నిలబెట్టుకోడానికి మామూలుగా జరిగే ఎన్నికల ప్రక్రియ మీదనే

## నిర్మల్ కలెక్టరేట్ లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 07,( పరివర్తన అవాజ్ న్యూస్) నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రామాయణాన్ని రచించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అన్నారు. వాల్మీకి రచనల్లోని విలువలను అందరూ పాటించాలని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలలో ఆర్డీవో రత్నకళ్యాణి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, మత్స్యశాఖ ఏడి రాజానర్సయ్య, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాల్మీకి జయంతి

మధిర అక్టోబర్ 7 ( పరివర్తన అవాజ్ న్యూస్) మున్సిపాలిటీ కార్యాలయంలో రామాయణ మహాకావ్య రచయిత, ఆది కవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మహర్షి వాల్మీకి ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ ఉదయ్ కుమార్ , మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శివ కృష్ణ , హెల్త్ అసిస్టెంట్ రేవతి, వార్డు ఆఫీసర్ లు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత ప్రధాన న్యాయమూర్తి 'సీజేఐ గవాయ్'పై దాడి అమానుషం

మధిర రూరల్ అక్టోబర్ 7 ( పరివర్తన అవాజ్ న్యూస్) భారత ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గవాయ్ పై దాడి అమానుషమని, ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు. మంగళవారంనాడు ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దారుణమైన దాడి అని, న్యాయవ్యవస్థ గౌరవం కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. హింస, బెదిరింపులకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని, మతోన్మాదం పరాకాష్టకు చేరిందనడానికి ఈ ఘటనే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి దాడులపై ప్రజలు ఏకగ్రీవంగా ఖండించాలని, దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ దాడులకు వ్యతిరేకంగా బార్ అసోసియేషన్ చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## విద్యుత్ సేవలను మెరుగుపరచండి

**టీజీ.ఎన్.పి.డి.సి.ఎల్ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాలు**

**అటవీ అనుమతులు, స్థల సేకరణ వేగవంతం చేయాలని సూచనలు**



నిర్మల్, అక్టోబర్ 07 ( పరివర్తన అవాజ్ న్యూస్) ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని టీజీ.ఎన్.పి.డి.సి.ఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులు ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యుత్ వినియోగం, సరఫరా పరిస్థితులు, అవసరాలపై సమగ్ర సమీక్ష చేశారు.కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, "జిల్లాలో కొత్త విద్యుత్ ఉపకేంద్రాలు లేదా లైన్లు అవసరమైతే ప్రతిపాదనలు వెంటనే పంపాలి. అటవీ ప్రాంతాల్లో కేంద్రాల నిర్మాణం, స్థంబాల ఏర్పాటు కోసం అవసరమైన అటవీ అనుమతులు త్వరగా పొందాలి" అని సూచించారు.అటవీ శాఖ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచిస్తూ, నిర్మాణాలకు సంబంధించిన వ్యయ అంచనాలు సిద్ధం చేసి నివేదికలు సమర్పించాలన్నారు. స్థల సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని, అవసరమైన చోట్ల మరమ్మత్తులు తక్షణం చేపట్టాలని ఆదేశించారు.రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, రైతులకు మరియు గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట కోతల అనంతరం పంట పొలాల్లో అవసరమైన చోట్ల కొత్త లైన్లు, మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు.విద్యుత్ సిబ్బంది తప్పనిసరిగా భద్రతా పరికరాలు ధరించి విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై చట్టబద్ధత వచ్చేంతవరకు పోరాటం ఆగదు : బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం



హైదరాబాద్ ( పరివర్తన అవాజ్ న్యూస్) బీసీల జనాభా తక్కువగా చూపిస్తూ కులగణన చేశారని,తూ తూ మంత్రంగా అసెంబ్లీ లో బిల్లు పాస్ చేయించడం తప్పించి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని,బీసీ రిజర్వేషన్లపై చట్టబద్ధత వచ్చేంతవరకు ఉద్యమ కార్యచరణ ఆగదని బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం స్పష్టం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు – న్యాయ వివాదాలు పరిష్కారం అనే అంశం పై బీసీ సంఘాల సమాలోచన కార్యక్రమం మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాలు, బీసీ విద్యావంతులు, బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ సర్పంచుల సంఘం, ఎంపిటిసిల సంఘం, జెడ్పిటిసిల సంఘం తదితర సంఘాలు పాల్గొన్నాయి.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్, బిసి జాతీయ కమిషన్, జాతీయ ఓబీసీ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య గౌడ్ ,బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు ,బీసీ, ఎస్సీ,ఎస్టీ, జేఏసీ చైర్మన్ డా. విశారదన్ మహారాజ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ పాల్గొనగా సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ మండల్ కమిషన్ కు వ్యతిరేకంగా ఉద్యమం నడిపిన చరిత్ర బిజెపిది అన్నారు. ఏ ఉద్యమం చేయకపోయినా ఆగ మేఘాల మీద ఈడబ్ల్యూఎస్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టి నాలుగురోజుల్లో అమలు చేయడం బీజేపీ కుటిలనీతికి సాక్ష్యం అన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి కొరవడిందని,అదే ఉంటే పార్లమెంటులో ఆ పార్టీ 42 శాతం బిల్లుపై చర్చ జరపాల్సి ఉండగా కనీసం ఆ ఊసే లేదని విమర్శించారు. మరో తెలంగాణ ఉద్యమం కంటే బలమైన బీసీ ఉద్యమాన్ని నిర్మించి మొత్తం రాజకీయ పార్టీలకు అతీతంగా ఏ ఒక్క కుల సంఘాన్ని బీసీ సంఘాన్ని వదలకుండా జేఏసీగా ఏర్పాటుచేసి ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామన్నారు.బీసీ రిజర్వేషన్లపై చట్టబద్ధత వచ్చేంతవరకు ఉద్యమ కార్యచరణ ఆగదని ఈ ఉద్యమ రూపం రాజ్యాధికారం వైపు పయనిస్తామని,దళిత,బహుజనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి సి పి ఎఫ్ అధ్యక్షుడు కుమార్ గౌడ్, జనరల్ సెక్రటరీ ప్రణీల్ చందర్, సర్పంచ్ ల సంఘం జేఏసీ చైర్మన్ యాదయ్య గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, బీసీ సంఘాల నాయకులు ఎస్. దుర్గయ్య గౌడ్, గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్, కోలా జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక వృత్తి విద్యను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 7, ( పరివర్తన అవాజ్ న్యూస్) ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న అధునాతన సాంకేతిక వృత్తి విద్యను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక వృత్తి విద్య కోర్సులను సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఈ కేంద్రాలలో వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ఇంటర్మీడియట్ కొరకు అదనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో గల రామ్ లక్ష్మణ్ రైస్ మిల్లును సందర్శించి రైస్ మిల్లుకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాల పురోగతిని పరిశీలించారు. రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లుల నిర్వాహకుల సమన్వయంతో లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలు మనందరికీ స్ఫూర్తిదాయకంజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 7, ( పరివర్తన అవాజ్ న్యూస్) మహనీయుల ఆశయాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి, కొమురం భీం వర్ధంతి వేడుకలలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మొహమ్మద్ విలాయత్ అలీ, సంబంధిత శాఖల అధికారులతో కలిసి హాజరై వాల్మీకి, కొమురం భీం చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని అన్నారు. సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యాలను మనకు అందించింది మహర్షి వాల్మీకి రచించిన "రామాయణం" అని, ప్రపంచానికి కర్తవ్య బోధన చేసిన మహా గ్రంథం అని అన్నారు. సత్యం, నీతి, ధర్మ మార్గాలను రామాయణం ద్వారా భవిష్యత్తు తరాలకు అందించారని, వాల్మీకి బోధనలు న్యాయం, సమానత్వ స్థాపనకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు ఎదురు నిలిచి పోరాడిన వీర యోధుడు, ఆదివాసీల ముద్దుబిడ్డ కొమురం భీం అని అన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమరి మండలం జోడేఘాట్ లో జన్మించి ఆదివాసి గిరిజనుల సంక్షేమం కోసం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి వీరోచిత పోరాటం చేశారని, ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రభుత్వం మహానుభావుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారి ఆదర్శాలను భావితరాలకు స్ఫూర్తిగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాటికొండ కమలాకర్ మృతి పట్ల పలువురు ప్రముఖులు ప్రగాఢ సానుభూతి తెలిపారు



మధిర రూరల్ అక్టోబర్ 7 ( పరివర్తన అవాజ్ న్యూస్) మండలం పరిధిలో మాటూరుపేట గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాటికొండ వెంకటేశ్వరరావు కుమారుడు తాటికొండ కమలాకర్ రావు అకాల మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు అనంతరం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తో మాజీ వార్డు కౌన్సిలర్ అప్పారావు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు పలువురు బి ఆర్ఎస్ నాయకులు తాటికొండ కమలాపూర్ మృతదేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



మధిర రూరల్ అక్టోబర్ 7 ( పరివర్తన అవాజ్ న్యూస్) మండలం పరిధిలో మాటూరుపేట గ్రామ వాస్తవ్యులు తాటికొండ వెంకటేశ్వరరావు కుమారుడు తాటికొండ కమలాకర్ రావు అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.నివాళులర్పించిన వారిలో సురంశెట్టి కిషోర్,మాదాల రామారావు,మాదల రాంబాబు, మాదాలశ్రీనివాసరావు,నిడమనూరు వంశీకృష్ణ, నెల్లూరి రవి,చిలువేరు బుచ్చిరామయ్య, తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, రెంటపల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## తాటికొండ కమలాకర్ మృతి పట్ల పలువురు ప్రముఖులు నివాళులర్పించారు




మధిర రూరల్ అక్టోబర్ 7 ( పరివర్తన అవాజ్ న్యూస్) మండలం పరిధిలో మాటూరు పేట గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాటికొండ వెంకటేశ్వరరావు కుమారుడు తాటికొండ కమలాకర్ రావు అకాల మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు అనంతరం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తో మాజీ వార్డు కౌన్సిలర్ అప్పారావు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు పలువురు బి ఆర్ఎస్ నాయకులు తాటికొండ కమలాపూర్ మృతదేహానికి పూలమాలవేసినివాళు లర్పించారు

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమాచార్యులు, రాజ్యలక్ష్మి దంపతులకు ఘన సన్మానం



మధిర అక్టోబర్ 7 ( పరివర్తన అవాజ్ న్యూస్) మున్సిపాలిటీ పరిధిలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి లో శ్రీ దీవి సాయి కృష్ణమాచార్యులు , రాజ్యలక్ష్మి దంపతులకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై ప్రభాకర్ రావు హాజరయ్యారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఎస్జీటీగా, స్కూల్ అసిస్టెంట్ బయాలజీగా ,ఇటీవలే ప్రమోషన్ లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా అనేక పాఠశాలలో నిబద్ధతతో పనిచేసి ఎందరో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి వారి సర్వతోముఖాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన శ్రీ సాయి కృష్ణమాచార్యులు సేవలు అభినందనీయమని,విద్యా శాఖకు ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చాయని మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లిశ్రీ తోట నరసింహారావులి , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ లిశ్రీమతి వేమిరెడ్డి నాగలక్ష్మిలి గారు, ఖమ్మం జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ రంగారావు, ఆర్ బ్రహ్మారెడ్డి,ఎస్.కె మదార్, సిహెచ్ వెంకట రవికుమార్, కొలగాని శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, షేక్ ఇబ్రహీం, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని ఆయన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సాయి కృష్ణమాచార్యులు కుమార్తె కుమారి లియశస్వినిలి చేసిన శాస్త్రీయ నృత్యంనల్లబోతుల రమ్యలి చేసిన లిజానపద నృత్యంలి, పదవ తరగతి విద్యార్థులు శరణ్య సాయి, శ్రీలక్ష్మి, అలేఖ్య, భవ్య శ్రీ, లావణ్య, అస్మిత, హర్షిణి బృందం చేసిన లికోలాట నృత్యంలి, చివరిగా కృష్ణమాచార్యులు ప్రదర్శించిన లివెంట్రిలాక్విజంలి విద్యార్థులను,గ్రామస్తులను విశేషంగా అలరించాయి.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్‌లో నస్పూర్ యువకుడు



నస్పూర్, అక్టోబర్ 5, ( పరివర్తన అవాజ్ న్యూస్) మంచిర్యాల జిల్లా నస్పూర్‌కు చెందిన యువకుడు ముడుమాల సాయి బ్రహ్మేశ్వర్ ప్రతిభకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. చెన్నై తాంబరం కాలేజీలో వరల్డ్ కరాటే మార్షల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్ "లార్జెస్ట్ కరాటే డిస్ప్లే" కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ మెడల్ సాధించాడు. ఈ ప్రోగ్రామ్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 872 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అధికారిక అటెంప్ట్ సర్టిఫికేట్‌లు లండన్‌లోని గిన్నిస్ సంస్థ నుండి మూడు వారాల్లో అందజేయనున్నట్లు తెలిపారు. సాయి బ్రహ్మేశ్వర్ ప్రస్తుతం శ్రీ చైతన్య డిఫెన్స్ కాలేజ్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. ఆయనకు కరాటే శిక్షణ అందిస్తున్న కరీంనగర్ కరాటే మాస్టర్ గుంటి అనిల్ కుమార్ స్వయంగా గిన్నిస్ రికార్డ్ హోల్డర్ కావడం విశేషం. సాయి బ్రహ్మేశ్వర్ సాధనపై స్థానికులు, తల్లిదండ్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# గురుకుల విద్యా పిట్ పాఠశాలలో విద్యార్థుల క్రీడలను

**ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



ఇబ్రహీంపట్నం 7 ( పరివర్తన అవాజ్ న్యూస్) రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నంలోని గురుకుల విద్యాపీట్ ఆవరణలో నిర్వహిస్తున్న, స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి కబడ్డీ, వాలిబాల్, ఖోఖో టోర్నమెంట్ ఎంపికలను, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ మామ, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఉప్పరగూడ పిఎసిఎస్ కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేష్, విష్ణువర్ధన్ రెడ్డి, జయమ్మ, భాను, గౌస్, ఎంఈఓ, గురుకుల విద్యాపీ ట్ యాజమాన్యం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మేస్త్రి రెడపంగి జయరాజు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



మధిర రూరల్ అక్టోబర్ 7 ( పరివర్తన అవాజ్ న్యూస్) మున్సిపాలిటీ పరిధిలోమాజీ ఎంపీటీసీ , మధిర కార్మిక సంఘం మాజీ నాయకులు , సీనియర్ మేస్త్రి రెడ పంగి జయరాజు ఆరోగ్య కారణంగా మంగళవారం నాడు మృతిచెందగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పట్టణ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, రూరల్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు కొఠారి రాఘవ, గద్దల స్వామి మరియు దేవి శెట్టి రంగారావు, మిరియాల సీతారామయ్య తదితరులు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రామంతాపూర్ డివిజన్ కు రూ 2 కోట్ల 50 లక్షలు నిధులు మంజూరు



మేడిపల్లి, అక్టోబర్ 7( పరివర్తన అవాజ్ న్యూస్) జలమండలి కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావుతో కలిసి జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి రామంతాపూర్లో వాటర్ వర్క్స్ కి సంబంధించి రూ 2 కోట్ల 50 లక్ష రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్భగా గంధం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్లో మంచినీటి సమస్యతోపాటు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరిచేందుకు రూ. 2.50 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రామంతాపూర్ వివేక్ నగర్ నుంచి శ్రీనివాసపురం వరకు, మధురానగర్ నుంచి మురుగునీటి పైప్లైన్ పనులు మంజూరు అయినట్లు తెలిపారు. మధురానగర్, వివేక్ నగర్, తూర్పు శ్రీని వాసపురం తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ పనులు, మంచినీటి పైపైన్ పనులు చేపడుతారని తెలిపారు.

# పార్టీ విస్తరణ , బలోపేతానికి కృషి చేస్తా: బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా బండారు నరేష్



కొణిజర్ల అక్టోబర్ 7 , ( పరివర్తన అవాజ్ న్యూస్) పార్టీ బలోపేతానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రమశిక్షణతో కష్టపడి పనిచేసి మెజార్టీ స్థానాలు గెలిచే విధంగా కృషి చేస్తానని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బండారు నరేష్ అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు పార్టీ బలోపేతం విస్తరణ లక్ష్యంగా ప్రకటించిన జిల్లానూతన కార్య వర్గంలో కొణిజర్ల గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు , అడ్వకేట్ బండారు నరేష్ ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గా నియమిస్తూ ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బండారు నరేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు శ్రీ నెల్లూరి కోటేశ్వరరావు , రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నారపరాజు రామచంద్రరావు, జాతీయ నాయకులు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సహ ఇన్చార్జి శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ నియామకంతో వైరా నియోజకవర్గనికి సముచిత స్థానం కల్పించారని అన్నారు. అంతేకాక యువతకు సముచిత స్థానం కల్పించారని ,జిల్లాలో పార్టీ విస్తరణ ,బలోపేతానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో క్రమశిక్షణతో, కష్టపడి పనిచేసి మెజార్టీ స్థానాలు గెలిచే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

# మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభల జయప్రదానికై గోడపత్రిక ఆవిష్కరణ







ఇబ్రహీంపట్నం 7 ( పరివర్తన అవాజ్ న్యూస్)తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఐదో మహాసభలు విజయవంతం కావాలని కాంక్షిస్తూ మున్సిపల్ కార్మికులు యూనియన్ నాయకులతో కలిసి తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి గోడపత్రికను తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయం ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ మాట్లాడుతూ అక్టోబర్ 14, 15వ తేదీల్లో తుర్కయంజాల్లో యూనియన్ రాష్ట్ర 5వ మహాసభలను నిర్వహిస్తున్నామని ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద కార్మిక హక్కుల మీద ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక విధానాల మీద రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 మంది ప్రతినిధులతో రెండు రోజులపాటు మహాసభలు నిర్వహిస్తున్నామని రాబోయే రోజుల్లో కార్మిక వర్గ సంక్షేమ ధ్యేయంగా ఈ మహాసభల్లో చర్చించి వారి సమస్యల పరిష్కారం కోసం ముందుకెళ్లనున్నట్లు తెలిపారు ప్రధానంగా మున్సిపల్ కార్మికులకు నెలకు 26 వేల రూపాయల కనీస వేతనంతో పాటు పర్మినెంట్, ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ గ్రాట్యూటీ లాంటి చట్టబద్ధ సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కార్మికుల వాటా తదితర సమస్యలను చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీనివాస్, బాల్రాజ్ సిఐటియు నాయకులు ఏం సత్యనారాయణ ఎన్ యాదగిరి, తల్లి కృష్ణ, తుర్కయంజాల్ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మేతరి దాసు, కార్మిక నాయకులు నవీన్ రవిచందర్, అర్జున్ మధు, అమర్ శీలం నగేష్, వెంకమ్మ, లక్ష్మి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ ల ఏర్పాటు కు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి



వనపర్తి టౌన్ ( పరివర్తన అవాజ్ న్యూస్) అక్టోబర్ 07: గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం స్టేజి 2 రిజర్వాయర్ ల ఏ ర్పాటు కు వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి కి దసరా పండుగ శుభాకాం క్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వనపర్తి నియోజకవ ర్గ పరిధిలో నిర్మాణం చేపట్టబోయే పలు రిజర్వా యర్ లపై సుదీర్ఘంగా చర్చించారు. నూతనంగా ని ర్మించబోయే గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్ నిర్మాణాలను చేపడితే నియోజక వర్గం పరిధిలో భవిష్యత్ తరాలకు సైతం సాగునీ టి ఎద్దడి ఉండదని ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఇం దుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించిన ట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఖిల్లా ఘనపురం మండ లంలోని ఘనపసముద్రం రిజర్వాయర్ ఏర్పాటు లో భూములు కోల్పోయిన అన్నదాతలకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాల ని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి నీ కోరడంతో స్పందిం చిన ముఖ్యమంత్రి వెంటనే రైతులకు నష్టపరిహా రం మంజూరు చేయనున్నట్లు తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రె డ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశా రు.

# సుప్రీంకోర్టులో సిజెఐ గవాయ్‌పై దాడికి నిరసనగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం లో పెద్ద ఎత్తున రాస్తారోకో

**వాహనాలు పెద్ద ఎత్తున స్థంభవించాయి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య**



ఇబ్రహీంపట్నం 7 ( పరివర్తన అవాజ్ న్యూస్) ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వి రమణ , పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి చేయడం హేయమైన చర్య.. కుల దురహంకారం, మత అసహనమూ నేడు దేశమంతటా రాజ్యమేలుతున్నాయి అని అన్నారు. రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల ఏమాత్రం గౌరవం లేని అనాగరిక, అసాంఘిక శక్తులు విచ్చలవిడిగా విజృంభిస్తున్నాయి. సుప్రీం కోర్టు న్యాయమూర్తి రాకేష్ కిషోర్ ఆర్ ఎస్ ఎస్ సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు లోనే సీజేఐ పై దాడికి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజు అని వారు అన్నారు. వీటిని కట్టడి చేయాల్సిన పాలకులు ప్రత్యక్షంగానో పరోక్షంగానో వారిని ప్రోత్సహిస్తూ ఉండటం ఆందోళన కలిగిస్తున్నదని,ఇది కేవలం ఒక వ్యక్తి పైన దాడి కాదు భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పైన దాడిగా భావిస్తూ భారత దేశ ప్రజలంతా ముక్త కంఠంతో ఖండిచాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడ సామెలు, ఎర్పుల నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు గోరెంకల నర్సింహా, సి.ఏచ్ బుగ్గరాములు, టౌన్ కార్యదర్శి సి. ఏచ్. ఎల్లేష్, బాలాపూర్ మండల కార్యదర్శి ఎం. యాదయ్య,మహేశ్వరం మండల కార్యదర్శి ఎ. శేఖర్, కేవీపీస్ జిల్లా కార్యదర్శి ఎం. ప్రకాష్ కరత్, నాయకులు చెన్నమోని శంకర్, ఎర్పుల వీరేష్, బోయిపల్లి సుధాకర్, ఎం. విజయ్, బి. యాదగిరి,ఎస్. ఎఫ్. ఐ డివిజన్ అధ్యక్షులు బోడ వంశీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమురం భీం 85వ వర్ధంతి వేడుకలు



మంచిర్యాల, అక్టోబర్ 7 ( పరివర్తన అవాజ్ న్యూస్) గిరిజనుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన ఆదివాసీ వీరయోధుడు గోండు బెబ్బిలి కొమురం భీం 85వ వర్ధంతి వేడుకలు మంచిర్యాలలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమంలో ముందుగా కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. "జల్ జంగల్ జమీన్" అనే ఆయన ప్రసిద్ధ నినాదాన్ని స్మరించుకుంటూ, నిజాం నిరంకుశ పాలనకు భీం చేసిన సాహసోపేత పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవాధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పి. నర్సయ్య, ఏ. రాజేశం, చి. రామస్వామి, జె. నారాయణ, జి. శ్రీనివాస్, శంకర్, తిరుపతి, భాస్కర్ రావు, రెడ్డన్న, కృష్ణన్న పాల్గొన్నారు.

# జస్టిస్ బి.ఆర్. గవాయి పై దాడి రాజ్యాంగ వ్యతిరేక చర్య: సిపిఎం మండల కమిటీ ఖండన.



జన్నారం , అక్టోబర్ 7, ( పరివర్తన అవాజ్ న్యూస్) భారత సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పై న్యాయవాది రాజేష్ కిషోర్ చెప్పు విసిరి దాడి చేయడాన్ని మంచిర్యాల జిల్లా జన్నారం మండల సిపిఐ(ఎం) మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. మంగళవారం పార్టీ కార్యాలయం లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా. సిపిఎం మండల కార్యదర్శి కామ్రేడ్ కొండగుర్ల లింగన్న మాట్లాడుతూ "న్యాయమూర్తులు రాజ్యాంగ పరిధిలో, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా తీర్పులు ఇస్తారు. మనువాదం, మతోన్మాదం లేదా సనాతన ధర్మం ఆధిపత్య ధోరణులకు అనుకూలంగా తీర్పులు ఇవ్వాలని కోరడం సరికాదు. ఈ విధమైన ప్రవర్తన ప్రజాస్వామ్యానికి ముప్పు" అని అన్నారు. సుప్రీంకోర్టు హాల్లో వాదనల సందర్భంగా రాజేష్ కిషోర్ చెప్పు విసరడం అత్యంత అనాగరిక చర్యగా ఆయన అభివర్ణించారు. "ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్య. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే చర్య చేసిన ఆ న్యాయవాదిని కోర్టు సస్పెండ్ చేయాలి" అని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అంబటి లక్ష్మణ్, కూకటి కారు బుచ్చయ్య, ఎస్.కె. అబ్దుల్లా, మగ్గిడి జయ, గుడ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు బయలుదేరిన పెద్దపల్లి ఎంపీ



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 7 ( పరివర్తన అవాజ్ న్యూస్) పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యేందుకు మంగళవారం భారతదేశం నుండి బయలుదేరారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ సమావేశంలో భారతదేశం తరపున పాల్గొంటూ దేశ అభివృద్ధి, సామాజిక సమానత్వం, న్యాయం, శాంతి వంటి ప్రధాన అంశాలపై చర్చించనున్నారు. ఈసారి జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఏకైక ఎంపీగా వంశీకృష్ణ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలకు గర్వకారణమని స్థానిక నాయకులు తెలిపారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ సమావేశాలకు హాజరయ్యే ఇద్దరు ప్రతినిధులలో గడ్డం వంశీకృష్ణ, కుమారి షెల్జా మాత్రమే ఉండటం విశేషం. సమావేశాల సందర్భంగా వివిధ దేశాల ప్రతినిధులతో వంశీకృష్ణ పరస్పర చర్చలు జరపనున్నారు. ప్రపంచ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సమానత్వం, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై భారత దృక్కోణాన్ని ఆయన వివరించనున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా ఎంపికి శుభాకాంక్షలు తెలియజేశారు.




## బ్లాక్ అండ్ వైట్‌లోనూ..
# సిమ్రాన్ మెరుపులు




ప్రస్తుతం సోషల్ మీడియాలో హీరోయిన్లు చేస్తున్న పనులు చూస్తుంటే.. కొత్త ట్రెండ్ మొదలయ్యిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు హీరోయిన్స్.. నిన్నటికి నిన్న సాక్షి మాలిక్ బ్లాక్ అండ్ వైట్ ఫోటోలలో గ్లామర్ తో అభిమానులను ఆకట్టుకుంది.. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో కుర్ర హీరోయిన్ సిమ్రాన్ చౌదరి కూడా వచ్చి చేరింది. తాజాగా బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు షేర్ చేసిన సిమ్రాన్ చౌదరి.. జీన్స్ ప్యాంట్, షర్ట్ తో కనిపించింది. అంతేకాదు మత్తెక్కించే కళ్ళతో.. వివిధ భంగిమలతో వయ్యారంగా ఫోటోలకు ఫోజులిస్తూ.. తన అందాలతో ఫాలోవర్స్ కి గిలిగింతలు పెడుతోంది. మొత్తానికైతే సిమ్రాన్ చౌదరి షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో.. ఈ ఫోటోలు చూసిన ఫాలోవర్స్ బాబోయ్ ఇంత అందాలు తట్టుకోవడం కష్టం అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# లంగా వోణిలో.. మాస్ జాతర!

- స్పెషల్ బీట్స్‌తో హుడియో హుడియో సాంగ్
- అదిరిపోయే స్టెప్పులేస్తున్న శ్రీలీల
- అభిమానులకు కన్నులపండుగ

మాస్ మహారాజా రవితేజ, క్రేజీ హీరోయిన్ శ్రీలీల జంటగా నటిస్తున్న లేటెస్ట్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'మాస్ జాతర'. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మేకర్స్ తాజాగా మరో పాటకు సంబంధించిన ప్రోమోను విడుదల చేశారు. రొమాంటిక్ బీట్స్‌తో సాగే ఈ పాట "హుడియో.. హుడియో" ప్రేక్షకులను ఆకట్టుకునేలా కనపడుతోంది. ఈ పాటలో శ్రీలీల లంగావోణీలో కనిపించిన విజువల్స్ యూత్‌ను ఆకర్షించేలా ఉన్నాయి. ఈ పాటకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించడమే కాకుండా, స్వయంగా పాట కూడా పాడారు. ఆయనతో పాటు హేషమ్ అబ్దుల్ వహాబ్ వాయిస్ అందించారు. ఈ రొమాంటిక్ పాటకు దేవ్ లిరిక్స్ అందించారు. పూర్తి పాటను అక్టోబర్ 8వ తేదీన విడుదల చేయనున్నారు. భాను బోగవరపు దర్శకత్వంలో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం అక్టోబర్ 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. [redacted]



# జాన్వీ కాపీ క్యాట్
## ఫాలెన్ ఏంజెల్స్ పేరుతో గ్లామర్ షో..



ప్యారిస్ అయినా షేక్ అయ్యేలా జాన్వీ ఇస్టయిల్ చూసారా? ఈ స్టయిల్ మునుపెన్నడూ చూడలేదా? కనీవినీ ఎరుగనిది! అంటూ కితాబిచ్చేస్తున్నారా? 1986లో గలియానో మొదటిసారి ఫాలెన్ ఏంజెల్స్ పేరుతో రూపొందించిన ఫ్యాషన్ శైలిని చాలా మంది ఫ్యాషన్ గురువులు తమ క్యాట్ వాక్ మోడల్స్ కోసం ఉపయోగించారు. ఇప్పుడు దానిని జాన్వీకపూర్ కూడా అనుకరించింది. స్టెల్లా మోడల్ కి అయినా మతి చెడేలా జాన్వీ విన్యాసాలు చూడతరమా? ఈ స్పెషల్ డిజైనర్ థై స్లిట్ ఫ్రాక్ లో జాన్వీ సంథింగ్ స్పెషల్‌గా కనిపిస్తోంది. పైగా బ్లాక్ కలర్ గ్లాసెస్ ధరించి జాన్వీ విన్యాసాలు రక్తి కట్టిస్తున్నాయి. ఎంపిక చేసుకున్న దుస్తులకు తగ్గట్టుగానే జాన్వీ బ్లాక్ గాగుల్స్, కాంబినేషన్ హై హీల్స్ ధరించింది. ప్యారిస్ వీధుల్లో జాన్వీ క్యాట్ వాక్ ల విన్యాసాల వీడియో కూడా ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.

# క్వీన్ ఆఫ్ బాలీవుడ్
## ఫ్యాషన్ షో లో ర్యాంప్ వాక్ అదుర్స్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్, ప్రస్తుత ఎంపీ కంగనా రనౌత్ చాలా కాలం తర్వాత ర్యాంప్ వాక్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఎంపీగా గెలిచిన తర్వాత కంగనా కనీసం సినిమాలను కూడా ఎక్కువ చేయడం లేదు. ఈ సమయంలో ఆమె ఒక ఫ్యాషన్ షో లో పాల్గొనడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ కంగనా సొంతం అనే విషయం తెల్సిందే. ఆమె సాధారణంగానే చాలా అందంగా ఉంటుంది. అలాంటిది ఫ్యాషన్ షో లో ర్యాంప్ వాక్ చేస్తే ఖచ్చితంగా జనాలు చూపు తిప్పకోలేరు అనడంలో సందేహం లేదు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనింగ్ సంస్థ రాబ్తా నిర్వహించిన ఫ్యాషన్ వీక్‌లో కంగనా రనౌత్ పాల్గొంది. పెళ్లి కూతురు తరహా మేకోవర్, ఔట్ ఫిట్ తో కంగనా సర్‌ప్రైజ్ చేసింది. విభిన్నమైన జ్యువెలరీ ధరించడం ద్వారా కంగనా అందరి దృష్టిని ఆకర్షించింది. ఫ్యాషన్ రంగంలో కంగనా తర్వాతే మరెవ్వరైనా అంటూ చాలా సార్లు నిరూపితం అయింది. ఇప్పుడు మరోసారి ఆమె తన సత్తా చాటింది అనడంలో సందేహం లేదు. సినిమాలకు దూరంగా ఉన్నా కూడా కంగనా ఇలాంటి ఫ్యాషన్ షో ల ద్వారా అభిమానుల ముందుకు రావడం ద్వారా అంతా హ్యాపీగా ఉన్నారు. ఇక ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కంగనా అందంకు అంతా ఫిదా అవుతున్నారు.

Edited, Printed Published & Owned by MOHAMMED KALEEM, Printed at: alisha PRINTING PRESS, 5-8-416/4, Ashok Nagar Colony, KAMAREDDY MANDAL & DISTRICT - 503111. TELANGANA STATE,
Published at 1-4-544, Panchamukhi Hanuman Colony, KAMAREDDY MANDAL & DISTRICT 503111. TELANGANA STATE, TELANGANA STATE - 503 111.
EDITOR& MANAGING DIRECTOR MOHAMMED KALEEM. TGBIL/25/A2214 Cell: 9704903467, Email: parivarthanaawaaz@gmail.com https://myawaaz.in